వైఎస్ జగన్ కీలక నిర్ణయం?..మళ్ళీ ఓదార్పు కి సిద్ధమా..? | 1

నారద వర్తమాన సమాచారం

జూన్ :13

వైఎస్ జగన్ కీలక నిర్ణయం?

మళ్ళీ ఓదార్పు కి సిద్ధమా..?

ఎన్నికల్లో ఘోర ఓటమితో కుంగిపోయిన వైసీపీ శ్రేణులను ఉత్తేజపరిచేందుకు మాజీ సిఎం జగన్ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

ఇటీవల పార్టీ క్యాడర్ పై జరుగుతున్న దాడులతో బాధితులుగా మారిన వారికి అండగా నిలబడాలని ఆయన నిర్ణయించుకున్నట్లు పార్టీ శ్రేణులు వెల్లడించాయి.

త్వరలోనే వారిని పరామర్శించి, భరోసా కల్పిస్తానని జగన్ ఇటీవల నేతలతో భేటీలో చెప్పినట్లు సమాచారం.

దీంతో వైఎస్ జగన్ మరోసారి ఓదార్పు యాత్ర చేస్తారనే ప్రచారం నడుస్తోంది.